# సాతాని వైష్ణవులు

సాతాని వైష్ణవులు వైష్ణవ మతప్రచారకులు. వారు వైష్ణవదేవాలయాల్లో సేవకులు వైష్ణవమత సాంప్రదాయాలను నిశితంగా తెలుసుకొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి విష్ణుమూర్తిని కీర్తిస్తూ పాడుతుంటారు. వైష్ణవమతం తమిళనాడు వైష్ణవ గురువుల ద్వారా ఆంధ్రదేశంలో వ్యాపించినందున వీరిని సాతాని జీయరు అనికూడా అంటారు. సాతాని అనగా దేహంలో మూడు భాగాలు ఏమి కప్ప కొనక నగ్నంగా ఉంచెడివారని అర్థము. శిరోముండనం చేయించుకొంటారు. చొక్కా ధరించరు. వైష్ణవ చిహ్నములైన



ఊర్ధ్వ పుండ్రాలు ముఖంపైన, రొమ్ముపైన భుజాలపైన ధరిస్తారు. శ్రీ విష్ణువుకు ప్రియమైన తులసిమాలలను మెడలో ధరిస్తారు. గజక అనేవిసనకర్రను చేతధరించెదరు. నెత్తిపై రాగిపాత్ర పెట్టుకొని ఇళ్లకు తిరిగి అళ్వారులు వ్రాసిన కీర్తనలు పాడుతూ భిక్షాటన సేకరిస్తారు. వీరు విశిష్టాద్వైత సాంప్రదాయమునను సరించి చక్రాంకితపరులు.

వీధులన్నీ తిరిగిన తర్వాత ఇంటికివెళ్లగానే భార్య ఎదురువచ్చి, కాళ్లుకడిగి తీసుకువెళుతుంది. ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలు త్యాగరాయకీర్తనలు గానం చేస్తుంటారు.

గ్రామంలో సాతానిజియ్యర్‌లు మరియు శైవమతవ్యాప్తిచేయు జంగందేవర వారు ప్రక్క ప్రక్కన కలసి ఉండెదరు. ఈ విధమైన వీరి సామరస్యం తెలుగువారిలోని పరమత సహనం అనాదిగా వస్తోందని తెలుస్తోంది. శ్రీ విబూధి భవానీ లింగం బృందము వారు ఈ కళారూప ప్రదర్శనలో ప్రసిద్ధులు.